# చూడు ముందుకి.. వెనక్కి.. ప్రక్కలకి కూడా!

గంటి రమాదేవి

బొంబాయినుంచి బయలుదేరిన ఎయిర్‌బస్ వింధ్య పర్వతాల మీదుగా ఎగిరేటప్పటికి టేకాఫ్ తర్వాత ఇరవయి నిమిషాలు పట్టింది. సెప్టెంబరు నెలాఖరు రోజులు నిర్మలమైన వాతావరణంలో పూనా విమానాశ్రయం, రన్‌వే స్పష్టంగా కన్పిస్తున్నాయి. గంటకు 550 మైళ్ళ కన్న వేగంగా దూసుకుపోతూ వుంది విమానం.

భరత్‌రాం చేతిలో వున్న ప్రాజక్టు రిపోర్టు చదవడం ఆపి కిటికీలో నుంచి చూశాడు.

సంధ్యచీకట్లు కమ్ముకుంటున్న ఆ వేళలో వింధ్య పర్వతాలు నల్లగా పెద్ద గొంగళ్ళు కప్పుకున్నట్టుగా వున్నాయి.

'ఇంకో నలభయి నిమిషాలు' అనుకున్నాడు భరత్‌రాం.

* * *

ధానా ఫర్టిలైజర్సు అండ్ కెమికల్స్ ఫ్యాక్టరీ ముందు కార్మికుల ప్రదర్శన జరుగుతోంది. గొంతు పగిలేటట్టు అరుస్తున్నారు కార్మికులు.

"మేనేజ్‌మెంట్ డౌన్ డౌన్..."

"జి.ఎమ్. నశించాలి"

"చెయిర్‌మేన్ నశించాలి"

"మా డిమాండ్స్ తీసుకుతీర్తాం"

లోపల జనరల్ మేనేజరు కులకర్ణి నెర్వస్‌గా కూర్చుని వున్నాడు. కార్మికుల డిమాండ్ల కాగితం బల్లమీద వుంది. ఛెయిర్‌మెన్ ఎయిర్‌పోర్టుకు వెళ్ళేముందు జరిగిన సంభాషణ గుర్తుకొచ్చింది

"డూ సమ్‌థింగ్ అండ్ ఎవర్ట్ స్ట్రయిక్"

* * *

ఎయిర్ హోస్టస్ టీ, బిస్కట్సు భరత్‌రాం ముందు ట్రే వోపెన్‌చేసి పెట్టి వెళ్ళిపోయింది. భరత్‌రాం ప్రయాణం చేసేది ఎయిర్‌బస్‌లో ఎక్సక్యూటివ్ క్లాస్. ట్రే వోపెన్ చేసేటప్పుడు ఎయిర్‌హోస్టస్‌కు ఆయన ఏకాగ్రతకు భంగం కలిగించే అవకాశం రాలేదు.

భరత్‌రాం బిస్కట్లు ముట్టుకోలేదు. మౌనంగా కాఫీ సిప్ చేస్తున్నాడు

చేతిలో 'నసాకి–భరత్' ది వండర్ కార్ ఆఫ్ ట్వెంటీఫస్టు సెంచరీ" అని హెడ్డింగుతో రిపోర్టు వుంది. చాంగ్ వా డే, లీ బుంమ్ సక్. చిన్ చాంగ్ సోక్, చాన్‌యోంగ్ బాన్, కిన్ సున్యాబీ. ఈ అయిదుగురితో పాటు భరత్‌రాం, కులకర్ణి ఫొటో ఆ రిపోర్టు మొదటి పేజీలో అతికించారు. ఈ అయిదుగురు కొరియన్లు

కొరియన్ కొలాబరేషన్‌తో క్రొత్తగూడెం దగ్గర "నసాకి–భరత్" ఫ్యాక్టరీ సైట్ చూడటం కోసం వెడుతున్నాడు భరత్‌రాం.

**విమానం మామూలుగా బయలుదేరుతోందే? సలీం చెయ్యలేకపోయాడా? పర్వాలేదు.... బొంబాయిలో చేయవచ్చు ఈ ఆలస్యం. కాకపోతే మిగిలిన బోర్డు మెంబర్సుకి సంజాయిషీ కష్టం. తర్వాతే వెళ్లాలి....**

...రాం చార్టర్డ్, కాస్ట్, కంపెనీ సెక్రటరీ ఇన్స్టిట్యూట్స్‌లో మెంబరు ఈ మూడు ప్రెస్టీజియస్ ఇనిస్టిట్యూట్స్‌లో మెంబరు అయినవ భారతదేశంలో చాలా తక్కువమంది వుంటారు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంటులో ఎం.బి.ఏ. కి సీటుకి అప్లయి చేస్తే ఆ తరువాత కోర్సుకు ఫెలోషిప్‌కు సీటు దొరికింది. అది పూర్తిచేసి గత పదిహేను ఏళ్ళుగా వివిధ కంపెనీలలో పనిచేసి ఆ అనుభవంతో ఇప్పుడు ఒక కంపెనీ ఛెయిర్‌మెన్‌గాను 19 కంపెనీల బోర్డులలో మెంబరుగాను భరత్‌రాం తన మేధస్సును, సేవలను అందిస్తున్నాడు.

"నసాకి–భరత్" ఇండో కొరియన్ వెంచరు. చిన్నకారును ముప్ఫయి, ముప్ఫయిఅయిదువేలలో మార్కెట్టులో ప్రవేశ పెట్టవచ్చని కొరియన్ గ్రూప్ నాయకుడి చాంగ్‌వాడే అభిప్రాయం. కొరియాలో పేటెంటు పొందిన ఇంజను, క్రొత్త సాంకేతిక పరిజ్ఞానంతో, కారబ్యులేటరులూ తీసుకువచ్చిన అద్భుతమైన సాంకేతిక మార్పులతో ఒక లీటరు ఇరవై అయిదు నుంచి ముప్ఫయి మైళ్ళవరకు నడవగల చిన్నకారును తయారుజేయడంలో కొరియన్ కొలాబరేషనుకు అంగీకరించాడు భరత్‌రాం.

జనరల్ మోటార్సు, డాట్సన్ కంపెనీలు ఈ ఇంజను పేటెంటును తమకు అమ్మవలసినదిగా ఆటో మోబైల్ ఇంజనీరు లీ బుంమ్‌సక్ ప్రలోభపెట్టడానికి ప్రయత్నించి ఫలితం పొందలేదని కొరియన్లు అన్నారు.

భరత్‌రాం పట్టిన ఏ పరిశ్రమ ఫెయిల్ కాలేదు. అది భరత్‌రాం బిజినెస్ ఎక్యూమన్.

కాని, ధీనా ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఫ్యాక్టరీలో నెలకొనివున్న పారిశ్రామిక సంబంధాలు చాలా బాధాకరంగా తయారయ్యాయిభరత్‌రాంకు.

"నసాకి–భరత్" కారుకు కనీసం వందకోట్లు పెట్టుబడి కావాలి. ఫొటోపైపు వరకు కనీసం అరవై కోట్లు కావాలి.

తను ఛెయిర్‌మెన్‌గా వున్న కంపెనీ అంటే ప్రజలలో ప్రభుత్వంలో ఇతరదేశాల పారిశ్రామిక వేత్తలలో ఎంతో గట్టి నమ్మకం, తమ పెట్టుబడి ఎంతో అభివృద్ధి చెందుతుందని.

ఎరువుల గిరాకీలో మాంద్యం ఏర్పడింది. దానికి తోడు అనావృష్టి పరపతి సౌకర్యాలమీద బ్యాంకుల ఆంక్షలు

భరత్‌రాం తన కనీస పెట్టుబడి అరవయి కోట్లు ఎలా సంపాదించడమా అని ఆలోచిస్తున్నాడు.



బొంబాయిలో గత కొద్ది నెలలుగా బట్టల మిల్లుల సమ్మె జరుగుతోంది.

ఇప్పుడు తన ఫ్యాక్టరీలో.

* * *

కులకర్ణి బెల్లు కొట్టాడు వచ్చిన ప్యూనుతో "టీ" అరేంజి చెయ్యమని చెప్పాడు. ఛైయిర్‌మేన్ తనని ఎలాగైనా ఈ సమ్మె విరమించేటట్టు చెయ్యమన్నాడు. అందుకే సమ్మె నాయకులను పిలిపించాడు.

ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింటు సెక్రటరీ ముగ్గురు వర్కింగ్ కమిటీ మెంబర్లు మొత్తం ఆరు మంది పెద్దగా చప్పుడు చేసుకుంటూ లోపలికి వచ్చారు. నోట్లో పాను, సిగరెట్టు నిర్లక్ష్యంగా చూపులు...కులకర్ణి గుండె దడదడలాడింది. ఈ ఆరుగురు కాదు ఇద్దరైనా సరే తలుచుకుంటే తన ఈ "పాష్" ఆఫీసు తనను కొన్ని క్షణాలలో నామరూపాలు లేకుండా చేయగలరు.

"హలో...వినాయక్...అనీల్....దాదా...కమాన్...కమాన్..." మొహంమీద తెచ్చి పెట్టుకున్న నవ్వుతో, కరచాలనం చేస్తూ వాళ్ళనిఆహ్వానించాడు కులకర్ణి. ఈ మర్యాదలకు వాళ్ళేం చలించినట్టు లేదు టీ వచ్చింది.

నములుతున్న పాను ఉమ్మి యాష్‌ట్రేలో వూసి హాయిగా టీ త్రాగారు. ఏమీ అనలేక మలినమైన ముఖంతో పాను మరకలతో వున్న తన యాష్‌ట్రే, టేబులు చూసుకున్నాడు కులకర్ణి.

"మీ డిమాండ్లలో ఛాలామట్టుకు అంగీకరించాం..." కులకర్ణి పూర్తి చేయకుండానే ప్రెసిడెంటు అందుకున్నాడు.

"చాలామట్టుకు...అయితే కుదరదు మొత్తం అన్నీ అంగీకరించవలసిందే"

"బొంబాయిలోచలికాలం చలితక్కువ. అయినా వింటర్ యూనిఫాం కావాలన్నారు ఇచ్చాం. (అది మీరెప్పుడూ వేసుకోలేదు. ఆ యూనిఫాం మీరేం చేస్తున్నారో మాకు తెలుసు. దానిని సగం ధరకు అమ్ముకుంటున్నారు. కులకర్ణి మనస్సులో అనుకున్నాడు) కాని మీ కుటుంబ సభ్యులందరికీ ఈ యూనిఫాం కావాలనడం అసమంజసం.

రెండవది. మీరు పనికి రాకపోతే ఆ జాగాలో మీ కుటుంబ సభ్యులలో ఎవరినో ఒకరిని పనిలోకి తీసుకోవాలనడం. ఒక్కరూగా మీరు చేయగలిగినది మీ కుటుంబ సభ్యులలో అందరూ ఎలా చేయగలరు?

మూడు వారానికి ముప్పైఆరు గంటల పని వేళలను ముప్పై గంటలకు తగ్గించాలనడం. ఇప్పటికే ఇనస్టాల్డ్ కెపాసిటీలో సగం మాత్రమే వినియోగించుకుంటున్నాం

నాలుగు. ప్రతి వర్కరుకు నెలకు రెండు బస్తాల ఎరువు, యూరియాగాని, నైట్రోజను, ఫాస్ఫేటుగాని మిశ్రమంగాని ఇవ్వాలనడం. అది మీకు ఏ విధంగా వుపయోగపడుతుందో?.

రోజుకు రెండు పూటలా టీ, లంచ్ అవర్‌లో ఫ్రీగా భోజనాలు పెడుతున్నాం. మీ పిల్లలకు స్కూలు ఫీజు రసీదు చూపిస్తే ఇవ్వడానికి ఒప్పుకున్నాం అలాగే వైద్య సేవలకు కూడా. సైకిల్ ఎలవెన్సు, రైల్ ఎలవెన్సు ఇస్తున్నాం. సంవత్సరానికి ఎనిమిది వేలు ట్రావెల్ గ్రాంటుగా యూనియన్‌కి ఇస్తూవున్నాం.

ఇవికాక...మన ఫాక్టరీలో ఏ ఇతర ఫాక్టరీ లోను లేని జీతాలు ఇస్తున్నాం. కరువు భత్యం పాయింట్ మూడు రూపాయలు ఇస్తున్నాం.

కులకర్ణి చెపుతున్నదానికి వినాయక్ అడ్డు వచ్చాడు.

"కులకర్ణీసాబ్...మా రిటైరుమెంటు వయస్సు అరవై అయిదుకు పెంచడం. ఖాళీలున్నా లేక పోయినా అయిదేళ్ళకో ప్రమోషను ఇవ్వడం. మాకున్న మగపిల్లలను పద్దెనిమిదేళ్ళు రాగానే విధిగా ఫాక్టరీలో వుద్యోగాలివ్వడం. ముఖ్యంగా మా ఆడవాళ్ళు, మధ్యాహ్నం మేం భోజనం చేసి రెస్టు తీసుకుంటున్నప్పుడు మా బదులుగా పని చేయడానికి వప్పుకోనడం...మీరు మర్చిపోయినట్టున్నారు మా డిమాండ్లు మొత్తం ముప్పైతొమ్మిది. అవన్నీ అవన్నీ...అవన్నీ వప్పుకుంటేనే మమ్ములను పిలవండి. లేదా అక్టోబరు ఒకటవ తారీకున పది గంటలకు నిరవధిక సమ్మె...

ఒక్కొక్కమాట ఫిరంగి గుండులా కులకర్ణి చెవులలో పేలాయి. వెళ్ళిపోతున్న నాయకులకేసి పాలిపోయిన వదనంతో చూస్తూ వుండిపోయాడు కులకర్ణి.

* * *

భరత్‌రాం పోర్టబుల్ టైపురైటరు తీసి టైపు చేసుకోసాగాడు.

"ఈజ్ లేబర్ కాస్టు రియల్లీ వేరియబుల్" అన్న వ్యాసం. బిజినెస్ వరల్డ్‌కు కాంట్రిబ్యూషను. భరత్‌రాం వ్యాసాలను కళ్ళకద్దుకుని వేసుకుంటారు బిజినెస్ మాగజైను వాళ్ళు.

కేప్టన్ రంగ్‌నేకర్ కాక్‌పిట్‌లో నుంచి బయటకు వచ్చాడు. భరత్‌రాంను బాగా ఎరుగును.

"హల్లోసార్...హౌ ఆర్యూ..."

భరత్‌రాం నవ్వుతూ చూశాడు కేప్టన్ వైపు.

"ఏమిటి ఇలా వచ్చారు?... ఆటో పైలట్‌లో పెట్టి వచ్చారా?..."

"అవును...ఇంకో ఏడెనిమిది నిమిషాలలో డిసెంటు (దిగడం) మొదలు పెట్టాలి మిమ్మల్ని పర్సనల్‌గా అటెండ్ చేద్దామని..."

"వెరీ వెల్ ఆఫ్‌యూ...మీ ఏర్ లైన్సు సర్వీసెస్ చాలా బాగుపడ్డాయి ఈ మధ్యన..."



## అంటే?

ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెల్సా" అడిగాడు నరహరి, మురహరిని.

"తెల్సు. ధరలు ఆకాశాన్నంటుతున్నా ప్రజలు సౌమ్యంగా వుండడం" చెప్పాడు మురహరి

—ఎస్. సుధాకర్‌రావు (సికింద్రాబాద్)

"మీరు మళ్ళి ఎప్పుడొస్తారు?"


"ఫస్టు అక్టోబరు...

"ఎక్సెక్యూటివ్ క్లాసులో కూర్చోలేరు అప్పుడు

# వండర్ కుర్మాసెన్

జయదేవ్
ఎల్యానారాయణరావ్

(గత సంచిక తరువాయి)





## చూడ్డం

"పక్కింటి పార్వతి వాళ్ళ అత్తయ్యని ఎంత బాగా చూసుకుంటుందో తెల్సా?" అన్నాడు సూర్యకాంతంతో సుబ్బారావు.

"ఆవిడకి నాలుగువరసల గొలుసుంది. మీ అమ్మదగ్గరేముంది చూట్టానికి" అంది కాంతం.

—మీరా (ఆదోని)

మీరు..." భరత్‌రాం భ్రుకుటి ముడిచి సాలోచనగా చూశాడు

"షెడ్యూల్స్ ఛేంజ్...ఎయిర్‌బస్ తీసేసి దాని స్థానంలో మూడు బోయింగులు వేస్తున్నాం".

"ఓ...ఐసీ..."

నసాకి-భరత్' కారు ప్రాజెక్టుకు అరవైకోట్లు ఎలా సంపాదించాలి? అనే ఆలోచన ముల్లులా గుచ్చుతూనే వుంది భరత్‌రాంకు. తన ఫాక్టరీలో సమ్మె అంటే ఉత్పత్తి నష్టం...ఇప్పుడు స్లంప్ కాబట్టి పర్వాలేదు. ఒనవరిలో మాంచి పేక్ సీజనులో ఎరువు సరఫరా చేయగల నిలవలున్నాయి. కాని తన యూనిట్‌కి నష్టంవస్తే ఈ కార్ ప్రాజెక్టుకు ఎవరు పెట్టుబడి పెడ్తారు?

"నసాకి భరత్ కారు రోడ్డుమీదకు రాదా..."

* * *

డిసెంట్ మొదలయినట్టుంది. కొద్దిగా కుదుపు మొదలయింది విమానంలో. ప్రయాణీకులందరూ ఎలర్ట్ అయ్యారు.

"ఇన్ ఎ ఫ్యూ మినిట్స్ వుయ్ షల్‌బి లాండింగ్...

ఎయిర్‌హోస్టసు ప్రకటన మృదువుగా, కర్ణపేయంగా వినిపిస్తోంది. భరత్‌రాం ఆలోచనలన్నీ బొంబాయిలో తన ఫ్యాక్టరీ సమ్మెపైనే వుంది.

* * *

ఆంధ్రప్రదేశ్, ఫర్టిలైజరు సోల్ డిస్ట్రిబ్యూటర్సు కారు పంపారు అనాలోచితంగా భరత్‌రాం కార్లో ఎక్కాడు.

హోటలు లాబీలో కారు ఆగింది తలుపుతీసి బయటకు వచ్చేటంతలో తీస్తున్న తలుపు ఎవరికో కొట్టుకుంది. ఆలోచనలనుండి బయటపడి "సారీ" అంటూ బయటకు వచ్చాడు. రేపు కొత్తగూడెం వెళ్ళాలి. కొత్తగూడెంలో ఫ్యాక్టరీ పెట్టడంలో ఒక విశేషం వుంది. పెట్రోలు దొరకడం అంతకంతకూ కష్టమైపోతూ వుంది. థెర్మల్ ఫ్యూయల్ సోలార్ ఫ్యూయల్ గురించి రీసెర్చి చెయ్యాలంటే అనువైన ప్రదేశం కొత్తగూడెం ప్రాంతం.

బయటకు వచ్చిన భరత్‌రాంను చూసి "హల్లో మీరు ఇక్కడే వుంటున్నారా?" అన్నాడు, కారు తలుపు తగిలిన మోకాలు రాసుకుంటూ. అతను ఎయిర్‌లైన్స్ క్యాప్టన్ రంగ్‌నేకర్.


"ఐయామ్ ఆపుల్లీసారీ..." నొచ్చుకుంటూ అన్నాడు భరత్‌రాం.

"ఈ పరాకు మీ ప్రొఫెషన్లో కాదు...మాకూ వుంటుంది. కాకపోతే పర్యవసానంలో తేడావుంది."

ఏమిటన్నట్లుగా చూశాడు భరత్‌రాం.

"మీరు పరాగ్గా వుండి నిర్లక్ష్యంగా పనిచేస్తే కొన్ని కోట్లుపోతాయి మేం సరిగ్గా వుండే కొన్ని వోట్లు...ఐమీన్...కొన్ని వోట్లు వేసే మనుషులు పోతారు. అందుకే నేనెప్పుడు వెనకా ముందే కాదు, ప్రక్కలకు కూడా చూస్తూ వుంటాను" రంగ్‌నేకర్ నవ్వుతూ చెపుతున్నాడు.

భరత్‌రాం మెదడులో మెరుపు మెరిసింది "వెనకా...ముందు...ప్రక్కలకికూడాచూడాలి"



"ఆనేబుల్ టుడు ఎనీథింగ్...స్ట్రైక్ ఇమినెంట్...అదర్ బోర్డ్ మెంబర్సు ప్రెస్సింగ్...వాంటు టు కన్సీడ్ ఆల్ డిమాండ్సు..."

హోటలు రిసెప్షన్‌లో, తనకువచ్చిన టెలెక్సు మెసేజి చదువుకుంటున్న భరత్‌రాం ముఖం జేవురించింది.

"కులకర్ణీ...అదర్ బోర్డు మెంబర్సు ఎబంచ్ ఆఫ్ ఫూల్స్..."

"బాధ్యతలేని యూనియన్లు...అవసరానికి మించిన రక్షణ...ఇలా అయితే దేశంలో పారిశ్రామిక ప్రగతి ఎలా వుంటుంది".

ఒక పారిశ్రామికవేత్తగా భరత్‌రాం ఆలోచన అది. అతని మెదడులో "ససాకి–భరత్" కార్ల ప్రాజెక్టు విజయంపొందడానికి ప్లాను తయారవుతోంది. దానికి ధానా ఫర్టిలైజర్సు అండ్ కెమికల్స్ సమ్మెను ఎలా వుపయోగించుకోవాలి. హఠాత్తుగా ఈ సమ్మె దేముడిచ్చిన వరంలా అనిపించసాగింది భరత్‌రాంకు. ఆలోచించినకొద్దీ తన పథకం చక్కటిరూపం దిద్దుకుంటోంది. అయితే తన ప్లాను మూడోకంటివాడికి తెలియకూడదు. వెంటనే ఓ టెలెక్సు ఫ్లాష్‌చేశాడు.

"ఎరైవింగ్ ఫస్టు రీచింగ్ బై ఐ.ఏ.సి. డి-128 యాక్సప్ట్ యూనియన్స్ డెడ్‌లైన్. ఎరేంజ్ బోర్డుమీటింగ్ పై నైన్ ఓ క్లాక్"

* * *

కులకర్ణి మెసేజ్ అందుకున్నాడు మిగిలిన ఏడు మంది బోర్డుమెంబర్సుకు మెసేజెస్ పంపాడు అందరూ ఫస్టుతారీకు తొమ్మిది గంటలకు బోర్డు మీటింగ్‌కు హాజరవుతామన్నారు. వక్కరుతప్ప అతనే కృష్ణన్...ఫైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు...

* * *

కొత్తగూడెంలో ఫ్యాక్టరీ కట్టడానికి స్థలాన్ని ఎంపికచేసి సాయంత్రానికి నగరం చేరుకున్నాడు భరత్‌రాం...తను అనుకున్న కార్యక్రమం జరిపించడానికి పూనుకున్నాడు. తన స్నేహితుడు బద్రీనారాయణకు ఫోను చేశాడు తను ఆరోజు అతనితో హోటలులో డిన్నర్ తీసుకుంటానని.

* * *

కృష్ణన్ మెసేజి అందిన మధ్యాహ్నమే కులకర్ణి ఆఫీసుకు తుఫానులా వచ్చాడు.

"వాట్ డూ యూ థింక్ యూ ఆర్ డూయింగ్. ఎరువుల నిల్వలు పెరిగిపోతున్నాయి. నాలుగయిదు నెలలకుగాని సీజనులేదు. కంపెనీ లిక్విడిటీ చాలా గడ్డుగావుంది. ఇప్పుడు వర్కర్సు డిమాండ్లు వప్పుకుంటే నెలకు పదిపన్నెండు లక్షల అదనపు భారం...డిసెంబరు పూర్తయ్యేసరికి వాటాదార్లు డివిడెంటు ఎంత అని గోలచేస్తారు ఈసారి రిజర్వులోంచి డివిడెంటు ఇవ్వాలి. బ్రేక్ ఈవన్ లేదు. వాటర్డ్ కాపిటల్ ఎక్కువగా వుంది. ఏమిటి భరత్‌రాంగారి వుద్దేశ్యం? ఆయన వచ్చి సంతకం పెడతారు. మిగిలినదమ్మీ డైరెక్టరు తలో సంతకం



## ఎంక్రోచ్ మెంట్స్


అద్దె ఇంటికోసం వెళ్ళాడు తాలూకాఫీసులో పనిచేసే తాతారావు.

"మీరు ఆఫీసులో ఏం డీల్ చేస్తుంటారు?" అడిగాడు ఇంటి యజమాని.

"ఎంక్రోచ్ మెంట్స్..." చెప్పాడు తాతారావు.

"వాటా ఖాళీ లేదండి..." చెప్పాడు ఇంటి యజమాని.

—కె. భూపతి (తిరుమల)





### గతం

బార్‌లో పెగ్గుమీద పెగ్గు ఎక్కిస్తున్నాడు సుబ్బారావు

"మిస్టర్! నేనెందుకు తాగుతున్నానో తెలుసా?" అడిగాడు బేరర్‌ని.

"తెలీదండీ!" అన్నాడు బేరర్.

"గతాన్ని మర్చిపోడానికి..." చెప్పాడు సుబ్బారావు.

"అయ్యబాబోయ్! అయితే తమరు ముందే బిల్లు చెల్లించాలి" అన్నాడు బేరర్ కంగారుగా.

— కె. నాగేశ్వరరావు (శివరాం)

జేస్తారు విలాసంగా. ఈ డిమాండ్సు మీట్ చెయ్యటానికి మేము మా డిపార్ట్‌మెంటు చావాలి" అని ఎంత దూకుడుగా వచ్చాడో అంత దూకుడుగా వెళ్ళిపోయాడు. కృష్ణన్.

త్రీస్టార్ హోటలు లాన్స్‌లో కూర్చునివున్నారు బద్రీనారాయణ భరత్‌రాం. నీళ్ళుచల్లిన పచ్చగడ్డి కాళ్ళ క్రింద నలుగుతూవుంటే హాయిగావుంది కొంతదూరంలో స్విమ్మింగ్‌పూల్ చాలా హడావిడిగావుంది. టేబులు పైన హాట్ డ్రింక్స్ పానీర్ (ఒక రకమైన జున్ను)తో చేసిన బజ్జీలు. ఫ్రైడ్ జీడిపప్పు చిప్స్...మిత్రులిద్దరూ ఏదో మాట్లాడుకుంటున్నారు. అయితే కందిరీగల్లాగా వారి మనస్సులో వారి వారి వ్యాపార సంబంధమైన ఆలోచనలు. హఠాత్తుగా అన్నాడు భరత్‌రాం.

"మన ఎయిర్‌లైన్సుకు మంచిరోజులువచ్చాయి పంక్చుయాలిటీలో నైన్టీనైన్ పర్సంటు సాధించింది జూన్‌లో...జూన్...జూలైలో సాధారణంగా తుఫానులు ఈశాన్య రాష్ట్రాలలో..."

"ప్రాపగాండాకు ఎన్నిరకాలయినా స్టాటస్టిక్సు అయినా ఇవ్వవచ్చు..."

"స్టాటస్టిక్సుకాదు. నేనెప్పుడూ ప్రయాణిస్తూనే వున్నానుగా ఇటీజ్ రియల్..."

తాను ఔనన్నది కాదంటే మనిషిలో పట్టుదల పెరుగుతుంది. కొంతమంది "నో" అన్నదీ సహించరు. భరత్‌రాం నేర్పుగా సంభాషణ నడుపుతున్నాడు.

"లైస్...డామ్ లైస్ అండ్ స్టాటస్టిక్స్, అన్న పాత సామెత వినలేదా...డామ్ లైస్‌కన్న మంచివి స్టాటస్టిక్స్..." బద్రీనారాయణ అన్నాడు.

"లెటస్ ప్రూవ్...నేను రేపు బొంబాయి వెళ్ళాలి. ఉదయం ఆరున్నరకు ఫ్లైట్...దాన్ని టయిముకు వెళ్ళనివ్వక కనీసం రెండు గంటలు ఆపితే ఐవిల్ షెల్ డౌను ఫైవ్ థౌజండ్..." భరత్‌రాం. నవ్వుతూ, జోకు చేస్తున్నట్టుగా, రెచ్చగొడుతున్నట్టుగా అన్నాడు.

"ఇవ్వన్నీ మా మనమడుకి చెబుతాను" బద్రీనారాయణ అన్నాడు. "అయినా నువ్వే వెళ్ళవలసిన విమానం ఆగిపోవాలని కోరుకుంటున్నావేమిటి?"

"ఏం లేదు...అంత ప్రొద్దున్నే లేవలేక..."


తన మాటలు ఇద్దరు ముగ్గురు ఆసక్తిగా వినడం భరత్‌రాం చూశాడు.

* * *

"టక్...టక్..."

తలుపుచప్పుడువిని తలుపుతీశాడు భరత్‌రాం. అతను వూహించినట్టుగానే అయింది. ఎదురుగా వున్న యువకుని చూసి అన్నాడు భరత్‌రాం.

"ఎస్..."



"ఐయామ్...సలీమ్...మే ఐ కమిన్..."

"ప్లీజ్ కమిన్...అని తలుపుకి అడ్డంతిరిగాడు భరత్‌రాం."

"సాయంత్రం మీ బెట్ గురించి...అదే విమానాన్ని రెండు గంటలు ఆలస్యచేస్తే అయిదు వేలు..." సలీం అన్నాడు.

"మీరు చెయ్యగలరా ఆ పని?" భరత్‌రాం ప్రశ్నించాడు.

"బెట్ విషయం అంటే ఏమైనా చేస్తాను" అన్నాడు సలీం.

సలీం సన్నగా, పొడుగ్గా వున్నాడు. చాకు లాగామీసం. కళ్ళకు నల్లగా చుర్మా. తల్లితండ్రులు బాగా డబ్బున్నవాళ్ళయి వుంటారు. కాలాన్ని డబ్బునీ వృధా చేస్తున్న యువలోకానికి ప్రతినిధిలా వున్నాడు సలీం

"సరే రేపు బొంబాయివెళ్ళే ఫ్లైట్‌ను కనీసం రెండు గంటలు ఆపాలి..."

"డన్...ఎడ్వాన్సుగా ఒకవెయ్యి ఇవ్వండి." సలీం అన్నాడు.

"యంగ్ మేన్...డిసీస్ బెట్...వేజర్... నీకు నేను ఈపని చెప్పడంలేదు...సో...నో క్వశ్చన్ ఆఫ్ ఎడ్వాన్సు. నువ్వూ నేను చెరొక అయిదువేలు ఒక కవరులో పెడదాం. నువ్వు చెప్పినట్టుగా విమానాన్ని ఆపినట్టయితే ఆ పది వేలు నాకు వస్తాయి"

"ఈ పదివేలు ఎవరిదగ్గర పెడదాం...నాకు నీమీద నమ్మకంలేదు"

"అలాగే నీమీద నాకుకూడా వుండకపోవచ్చు. అందుకే మనం ఈ డబ్బును ఒక కవరులో పెట్టి సీలుచేసి హోటలు మేనేజరుకిస్తాం. రేపు తొమ్మిదిన్నర తర్వాత అతను ఎయిర్‌పోర్టుకు ఫోన్‌చేసి విమానం రెండు గంటలు లేటయిందాలేదా తెలుసుకుంటాడు. లేటు అయినట్టయితే ఈ కవరు నీకు అందజేయబడుతుంది. లేదా మెయిల్ ఆర్డరుద్వారా ఈ డబ్బు మొత్తం నా ఖాతాలో జమ అవుతుంది. మంజూర్ హై...."

"కాని ఒక్క షరతు..." సలీం అన్నాడు.

"ఏమిటది?" భరత్‌రాం అడిగాడు.

"మీరు మామూలుగా ఎయిర్‌పోర్టుకు వెళ్ళిపోవాలి!"

"ఎలాగు రెండు గంటల ఆలస్యం వుంటుందిగా...అలా వెళ్ళకపోతే?"

"మీకే నష్టం"


ఇద్దరూ చెరొక అయిదువేలు కవరులో పెట్టడం. సీలువేయడం మేనేజరుకి ఇచ్చి అదేం చేయాలో చెప్పడం జరిగిపోయాయి.

సలీం వెళ్ళిపోయిన తర్వాత. భరత్‌రాం ఆలోచించాడు. ఈ తాడూ బొంగరంలేని యువకుడు విమానాన్ని ఎలా ఆపుతాడు. అందులో ఫస్టు ఫ్లైటు. ఇనాగ్యురల్ డే కూడా.

నిద్రలోకి జారుకుంటూ వుండగా తట్టింది భరత్‌రాంకు.

---

లేరు




—పండరినాథ్

---



## ధర్మం

"బాబూ... ధర్మం..." అడిగాడు ముష్టివాడు.

"పది రూపాయలు చిల్లరుందా?" అన్నాడు భీమయ్య.

"ఉంది బాబూ..."

"పది రూపాయలున్న వాడివి, నీకుదానం ఎందుకు పోపో..." కసిరేశాడు భీమయ్య.

"పైసా చిల్లరలేనోడివి నువ్వేం దానం చేస్తావు పోవయ్యా" అన్నాడు ముష్టివాడు.

-వి. ఎస్. ఎస్. శర్మ (విజయవాడ)

---

"బాంబ్ స్కేర్"

* * *

ఆరుగంటలకు ఎయిర్‌పోర్టు చేరుకున్నాడు భరత్‌రాం. టిక్కెట్టు ఇచ్చి బోర్డింగ్ కార్డు తీసుకున్నాడు. ఇనాగ్యురల్ ఫ్లైటు మూలాన హడావుడిగావుంది ఏయిర్‌పోర్టు.

కౌంటర్ క్లోజుచేసి ట్రాఫిక్ స్టాఫ్ అంతా వెళ్ళిపోయారు విమానం దగ్గరకు.

సెక్యూరిటీ చెక్ అయింది. భరత్‌రాం మిగిలిన ప్రయాణీకులతో విమానం ఎక్కాడు. బోయింగు విమానం అవడంవల్ల ఎక్సిక్యూటివ్ క్లాస్‌లేదు.

విమానం మామూలుగా బయలుదేరుతోందే? సలీం చెయ్యలేకపోయాడా? పర్వాలేదు... బొంబాయిలో చేయవచ్చు ఈ ఆలస్యం. కాకపోతే మిగిలిన బోర్డు మెంబర్సుకి సంజాయిషీ కష్టం. కాని తాను మాత్రం కార్మిక నాయకులు ఇచ్చిన డెడ్‌లైన్ పదిగంటలు దాటిన తర్వాతే వెళ్ళాలి. కాని తాను లేటురావడం అన్న నింద నుండి తప్పించుకోడానికి అయిదువేలు ఖర్చు పెట్టాడు. అరవై కోట్ల పెట్టుబడి పెట్టే పారిశ్రామిక వేత్తలు తన రికార్డు చూస్తారు. ఏ కంపెనీలో ఇంతవరకు నష్టం రాలేదు. సమ్మెలు, లాకౌట్స్‌లేవు..."

ఆలోచిస్తూన్న భరత్‌రాంకు కాక్‌పిట్‌లోనుంచి ఎనౌన్స్‌మెంటు వినిపించింది.

"డ్యూ టు టెక్నికల్ స్నాగ్ ఆల్ ది పాక్స్



## తెలిసిచావదు

తలుపు తీసింది తాయారు.

"మందుకొట్టి వచ్చారూ అంటే మీకు ఇల్లయిందీ, వాకిలయిందీ తెలిసి చావదు" విసుక్కుంది బలరామ్‌ని.

"వచ్చాం, ఇది ఇల్లేనన్నమాట ?... వస్తా మరి..." అంటూవెళ్ళిపోయాడు బలరామ్.

-వర్చస్వి (హైదరాబాద్)

ఆర్ రిక్వెస్టెడ్ టు డిస్‌ఎంబార్క్..."

సెక్యూరిటీ విమానాన్ని చుట్టుముట్టింది కంగారు కంగారుగా అంతా దిగిపోయారు. వేగేజి ట్రాలీలు వేగంగా కదలడం ప్రారంభించాయి.

ఎయిర్‌పోర్టు క్యాంటీనులో బ్రేక్‌ఫాస్టు చేస్తూ అద్దాలలోంచి చూశాడు భరత్‌రాం. పెద్ద కొండ చిలువనుపట్టిన చీమల్లా బోయింగు విమానంచుట్టూ హడావిడి పడుతున్నారు స్టాఫ్.

* * *

పన్నెండయింది బొంబాయి చేరుకునేసరికి భరత్‌రాం ఎయిర్‌పోర్టులో, కులకర్ణి, కృష్ణన్ మిగిలిన బోర్డు మెంబర్సు భరత్‌రాంను కలుసుకున్నారు. ఫైనాన్షియల్ టైమ్సు, ఎకనామిక్స్ టైమ్సు ఇతర పత్రికల ప్రతినిధులు కాచుకుని ఉన్నారు. అప్పుడే రాసేసుకుంటున్నారు. డిలే ఇన్ ఎయిర్ క్రాఫ్టు ట్రెగ్గర్స్ స్ట్రయిక్.

"మీరు ఎయిర్‌లైనును స్యూ చేస్తారా ?" పత్రికా విలేఖరి అడిగాడు.

"ఇట్ విల్‌నాట్ స్టాండ్...యునో. పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్, రైల్వేస్, ఎయిర్‌వేస్...దే కాన్ట్ బీ స్యూడ్..."

ఫ్యాక్టరీ కార్లలో భరత్‌రాం, కులకర్ణి,కృష్ణన్ మిగిలిన బోర్డు సభ్యులు ఫ్యాక్టరీ ఆఫీసుకు చేరుకున్నారు! కొంత సమాలోచన అయిన తర్వాత భరత్‌రాం అన్నాడు.

"సమ్మెకారులను మంతనాలకు మనంతట మనం పిలవము. లెట్ ది స్ట్రైకు కంటిన్యూ."

"వాళ్ళ జీతాలు" కృష్ణన్ అన్నాడు.

"నో వర్క్... నో వేజెస్..." కులకర్ణి అన్నాడు.

* * *

సమ్మెల చదరంగంలో ఒక్కోసారి కార్మికులు ఒక్కోసారి యాజమాన్యం ఓడిపోతూ వుంటారు. కార్మికులది సంఘటిత శక్తి. యాజమాన్యానిది ధన శక్తి.

* * *

రెండు నెలలు గడిచాయి. విసిగెత్తిన సమ్మెకారులు భరత్‌రాం చేసిన ప్రతిపాదనలు అన్నిటికి అంగీకరించారు. వేతనంలో ఏభై రూపాయల వృద్ధి ఎంతో సంతోషంగా స్వీకరించారు. కార్మికులు, యాజమాన్యం ఒక్కటున్న భావం ఏర్పడింది వాళ్ళలో.

* * *

భరత్‌రాం... ది మేనేజ్‌మెంటు విజార్డు... అన్న వ్యాసం చదివి అన్నాడు కులకర్ణి.

"సార్...కొన్ని సందేహాలు..."

చెప్పమన్నట్టు చూశాడు భరత్‌రాం.

ముందు సమ్మెను ఆపమని చెప్పారు. తరువాత సమ్మె చేసేటట్లుపరిస్థితులు ఎందుకు కలిగించారు?"

"ఒకటి...సమ్మె ఆపాలంటే కార్మికుల పిచ్చి కోరికలను ఆమోదించాలి. రెండు ఎరువుల గిరాకిలో మాంద్యం ఏర్పడింది. మనం మామూలుగా పని చేసేటట్టయితే నిల్వలు బాగా పెరిగి నిలువ చెయ్యటం కష్టం అవుతుంది. ముఖ్యంగా మూడవది మనం కంపెనీ నష్టంతో నడుస్తోంది. ఈ సంవత్సరం నుంచే. ఆ పరిస్థితి ఇంకా రెండేళ్ళ వరకు కొనసాగుతుంది."

"ఈ సమ్మె వల్ల అది ఏ విధంగా సమసిపోతుంది. సమ్మె జరిగినా జరగకపోయినా నష్టం వస్తుందిగా ?"

"డిసెంబరు 31 న ఇచ్చే నా స్పీచ్ చదివితే నీకే తెలుస్తుంది" అని తన ప్రసంగం చిత్తుప్రతిని చూపించాడు.

"దురదృష్టవశాత్తు ఎరువుల కర్మాగారంలో జరిగిన సమ్మెవల్ల డివిడెండు రేటు బాగా పడిపోయింది. నా యాజమాన్యం క్రింద వున్న మిగిలిన కంపెనీలలో ఎప్పటిమాదిరిగా 20 శాతం డివిడెండ్లు ఇస్తూవున్నాము."

"నసాకి-భరత్" కార్ల ప్రాజెక్టు కు ఈ ప్రసంగం ఏ మాత్రం దెబ్బతియ్యలేదు.

ఇంతలో పి.ఏ. టైపు చేసిన ఒక ప్రకటన తీసుకువచ్చాడు.

"ఇది ప్రాస్పెక్టసు కాదు. ప్రకటన మాత్రమే. 'నసాకి-భరత్' కారు, మీరు కొనడానికి ఎనిమిది ప్రత్యేక కారణాలు. ఒకటి ఇంధనం. పెట్రోలు-థెర్మల్ ఫ్యూయల్ వాడవచ్చు. తరువాత కాలంలో సూర్యరశ్మితో నడిచే విధంగా మార్చుకోవచ్చు. 2) శబ్దంరాదు, 3) తక్కువ ధర, 4) ఇరవై ఒకటవ శతాబ్దపే డిజయిను...

ఇలా సాగిపోతోంది ప్రకటన.

"అరవై కోట్లుకాదు. నూటయాభై కోట్లు దాటుతుంది డిపాజిట్లు..." కులకర్ణి అన్నాడు.

భరత్‌రాం తన పిల్లిగడ్డాన్ని సవరించుకుంటూ కళ్ళు మూసుకున్నాడు.

*

పాతవస్తువులు -రామకృష్ణ

